



# మహాతల్లి

చెన్ను సుశీలారామం

"పార్వతమ్మ గారూ!... పార్వతమ్మ గారూ!..." హాల్లో ఎవరో పిలుస్తూండ డంతో వంటపనిలో వున్న పార్వతమ్మ స్టవ్ మంట తగ్గించి చేతిలో గరిట అక్కడే పెట్టి వంట గదిలోంచి హాల్లోకొచ్చింది. అక్కడ నిలబడున్న అతన్ని చూసి నవ్వుతూ ఆహ్వానించింది.

"పేరయ్యగారూ... రం(డండి... ఇలా కూర్చోండి... మిమ్మల్నే తల్చుకుంటున్నాను. ఇంతలోకి మీరే వచ్చారు. మీకు నూరేళ్ళాయుష్షు".

"అమ్మా నాకెందుకమ్మా నూరేళ్ళాయువు? గంపెడు సంసారాన్నీదలేక ఎంత వేగం ఈ భవబంధాల్నుండి విముక్తుడ్ని చేసి నీ దగ్గరకు తీసుకుపోతావా భగవంతుడా అని రోజూ ఆ పరమాత్ముడ్ని వేడుకుంటున్నాను తల్లీ..."

"ఛ... ఛ... అవేం మాటలండీ పేరయ్యగారూ... ఎంతో మందికి వివాహాలు కుదిర్చి ఎందరో జంటల్ని ఒకటిగా చేస్తున్నారు. అంతటి మహత్తరమైన పుణ్యకార్యాల్ని చేస్తూన్న మీకు, ఆ భగవంతుడు మేలే చేస్తాడు. మీరు బాధపడకండి. ఏంటీ ఇంకా నిలబడే ఉన్నారు? ఇలా కూర్చోండి పేరయ్యగారూ.... ఆ పేపరు తిరగేస్తూ వుండండి... రెండు నిముషాల్లో వస్తాను" పార్వతమ్మ వంటగదిలోకెళ్ళి స్టవ్ కట్టి పేరయ్యకి, కాఫీ కలిపి తెచ్చి అతనికిచ్చి తనూ అక్కడే సోఫాలో కూర్చుంది.

పేరయ్య కాఫీ తాగడం పూర్తిచేసి ఖాళీ కప్పు కుర్చీ పక్కన పెట్టాడు. "ఆ(... ఇప్పుడు చెప్పండి. ఏంటి సంగతులు? ఈసారైనా మా అబ్బాయికేదన్నా మంచి సంబంధం తెచ్చారా?" కుతూహలంగా అడిగింది.

"ఆ(... ఆ(... అక్కడికే వస్తున్నానమ్మా... నా ఎరికలో, రెండు మంచి సంబంధాలుంటే... వాళ్ళ

వివరాలు, ఆ పిల్ల ఫొటోలు పట్టుకొచ్చాను" మాట్లాడుతూనే చేతి సంచీలోంచి కవర్ ఒకటి తీసి, దానిలో వున్న ఫొటో పార్వతమ్మ చేతిలో పెట్టాడు.

"అమ్మాయి పేరు అన్నపూర్ణ. తండ్రి పెద్ద కాంట్రాక్టరు. ఒక్కతే కూతురు. ఇద్దరు మగపిల్లలు. మీరు కోరిన కట్న కానుకలిచ్చు కుంటారు. ఆస్తిపాస్తుల్తో సంబంధం లేదు. అబ్బాయి బుద్ధిమంతుడైతే చాలు అన్నారు. కనుకనే, మీ ఇల్లు వెదుక్కుంటూ వచ్చాను. మీకు మీ అబ్బాయికి, ఈ సంబంధం నచ్చితే పెళ్ళిచూపుల కేర్పాటు చేస్తాను".

"నాకైతే అమ్మాయి బాగానే ఉంది. మా చంద్రం ఇంట్లోనే వున్నాడు. వుండండి... వాడ్ని పిల్చి ఫోటో చూపిద్దాం. 'చంద్రం... బాబూ చంద్రశేఖరం... ఇలా రా నాన్నా'... "

తన గదిలో కూర్చుని పుస్తకం చదువుకుంటున్న చంద్రం లేచి హాల్లోకొచ్చాడు. "ఏంటమ్మా పిల్చావు? ఓహో పేరయ్యగారొచ్చారా? ఏవండీ పేరయ్యగారూ ఈసారెలాంటి తలకి మాసిన సంబంధాలు వెతికి తెచ్చారు?"

ముక్కుమీద వేలుంచుకున్నాడు పేరయ్య. "హన్నన్నా... ఎంతమాట అనేశారు బాబూ? కొత్తల్లో .... అదే... మీ సంగతి తెలీనప్పుడు అలాంటి సంబంధాలు తెచ్చానుగానీ, ఇప్పుడెందుకు పట్టుకొస్తాను చెప్పండి?"

"ఒరే బాబూ... ఇదిగోరా ముందీ ఫోటో చూడు. అమ్మాయి లక్షణంగా ఉన్నట్టు కనిపిస్తోంది. తండ్రి కాంట్రాక్టరట, ఒక్కతే కూతురు. కట్నకానుకలు బాగానే ఇస్తారట..."

తల్లి మాటలు వింటూనే ఫోటో అందుకుని చూశాడు చంద్రం. "అమ్మాయి ఫర్వాలేదు. ఏదో అడ్జస్టయి పోవచ్చులే. కూతురొక్కతే అంటున్నారు. సంతోషం. మరి కొడుకులు....?"

"ఉన్నారు బాబూ. ఇద్దరు. అమ్మాయికి అన్నలే ఇద్దరూనూ" పేరయ్య చెప్పాడు.

చంద్రం మొహం కళ తప్పిపోయింది. చేతిలో ఫోటో తల్లి ఒళ్ళోకి గిరాటేశాడు. "అమ్మా ఈ పిల్ల నాకు నచ్చలేదు. మరీ తెల్లని తెలుపు. ఒంట్లో రక్తమే లేనట్టు పాలిపోయి ఉంది. ఆ కళ్ళేంటి... మిడిగుడ్లు, లక్కపిడత లాంటి నోరుండాలిగానీ,... దాక లాంటి నోరుంటే, ఏవిటందం చెప్పు?"

"సరే... పెళ్ళాడేది నువ్వు. నీకు నచ్చనప్పుడు ఎవ్వరం మాత్రం ఏ చెయ్యగలం? పేరయ్యగారూ... ఇంద ఈ ఫోటో తీసుకుని జాగ్రత్త పెట్టుకోండి".

పేరయ్య ఆ ఫోటో సంచిలో పెట్టేసి మరో ఫోటో బైటికి తీశాడు. "ఇదిగో... ఈ అమ్మాయిని చూడండి... పిల్ల పేరు పంకజాక్షి. తండ్రి పెద్ద బిజినెస్ మాగ్నెట్. పంకజాక్షికి ఒక చెల్లెలుంది. అంతే ఉన్న ఆస్తి మొత్తం ఇద్దరాడ పిల్లలకు చెందేలా వీలునామా రాసేశాడు తండ్రి. అసలు మీకు రావాల్సిన సంబంధం కాదండీ ఇది... మీకు బాగా తెల్సిన బుద్ధివంతుడైన కుర్రాడ్ని వెదికి పెట్టండీ అంటూ, వాళ్ళు నాకు పదే పదే చెప్పిన మీదట మీకు తెచ్చానీ సంబంధాన్ని..."

"చాల్లే... ఆపండిక... అమ్మా నీకెన్నిసార్లు చెప్పానే... ఇలాంటి సంబంధాలేవీ చేసుకోనని....?" కోపంగా అన్నాడు చంద్రం.

"చెప్పావనుకో... కానీ, నువ్వు కోరుకున్నటువంటి పిల్ల దొరకడం చాలా కష్టంరా... ఇప్పటికే, నీకు ముప్పయి ఏళ్ళు దాటిపోతున్నాయి. నాకా వయస్సయిపోయింది. కోడలొస్తే విశ్రాంతిగా కూర్చోవచ్చని మనవల ముద్దు ముచ్చట్లు చూస్తూ తనువు చాలించాలని ఆశపడ్తుంటే నువ్వు చూస్తే ఇలా తెచ్చిన సంబంధాన్నల్లా వంకలుపెడ్తూ అన్నిటినీ తిప్పికొడ్తున్నావు" నీరసంగా అంది పార్వతమ్మ.

"అమ్మా... అబ్బాయి గారి కోరికేంటి?" పేరయ్య అడిగాడు.

"ఏవుంది పేరయ్యగారూ. తల్లిదండ్రులకి ఒక్కత్తే కూతురై ఉండాలి. అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు ఉండకూడదు..."

"ఓ... అదా... అలా చెప్పండి మరి... అబ్బాయి గారి మనసు ఇదీ అని తెలిసింది. ఇహ చూడండి మరి. అచ్చు అలాంటి సంబంధం ఒకటి ఇదిగో ఇక్కడే నా సంచీలో వుంది..."

చంద్రం మొహం వెలిగిపోయింది. "పేరయ్యగారూ.. మరిందాకట్నుండీ ఈ చిల్లర మల్లర సంబంధాలే చెప్తున్నారు తప్ప అసలు సిసలైన దాని గురించి మేం అడిగితే తప్ప చూపించడంలేదు? కారణం ఏంటి?" నిలేశాడు.

"కారణం ఒకటే బాబూ... ఇప్పుడు నేను చూపించబోయే అమ్మాయి బంగారు గుడ్లు పెట్టే బాతే. కాని... అనాకారి మరి..."

"ఆఁ... అందందేవుంది లెండి... మనిషి ముఖం కంటే ఆ మనిషి వెనక నున్న మనీ ముఖ్యం. ఏదీ ఇలా ఇవ్వండి ఆ ఫోటో... " ఆత్రంగా అందుకున్నాడు చంద్రం.

"అమ్మాయి పేరు లక్ష్మీదేవి. పేరుకు తగ్గట్టు లక్ష్మీ పుత్రిక. తల్లిదండ్రులు ఎన్నో నోములు, వ్రతాలు చేశాక లేకలేక కలిగిన ఏకైక సంతానం. రెండు తరాలకు సరిపడా ఆస్తి వుంది. తల్లి తండ్రి రోగిష్టి వాళ్ళు. అమ్మాయికి పదహారోసంవత్సరమే అయినా ఏ క్షణాన్న ఎలా ఉంటామోనని కూతురు పెళ్ళి ముచ్చట కాస్త చూసుకున్నాక ఎప్పుడు పోయినా ఫర్వాలేదని యోగ్యుడైన అబ్బాయి చేతికి తమ బిడ్డని అప్పగించాలని ఆశపడ్తున్నారు. మొన్ననే నన్ను పిలిపించి తమ బిడ్డని ఆమె వెనకనున్న ఆస్తిని జాగ్రత్తగా సంరక్షించే కుర్రాడ్ని వెతికి పెట్టమని చెప్పారు".

కొడుకు చేతిలోని ఫోటో అందుకుని చూసింది పార్వతమ్మ. ఆమె ముఖం అప్రసన్నంగా మారిపోయింది. "అమ్మా... నీకు ఆ


ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాస పత్రిక

జూలై 2003

సంచిక

మార్కెట్‌లో ఉన్నది



చదవండి! చదివించండి!!



## ఆలోచన లేకుండా...!

'అందాజ్' హిట్ అవడంతో లారా దత్తా పూర్తిగా సంతోషంలో మునిగిపోయింది. తొలిసినిమా సక్సెస్ అవడంతో లారా దత్తాకు ఆఫర్స్ మీద ఆఫర్స్ వస్తున్నాయి. అయితే, వాటిల్లో ఏ ఒక్కటీ తిరస్కరించకుండా అన్నింటినీ అంగీకరిస్తోంది. ఇలా అయితే కరీనా కపూర్‌లాగా ఫ్లాప్ హీరోయిన్‌గా లారా మిగిలిపోవల్సిందేనని బాలీవుడ్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా లారా దత్తా రెమ్యూనరేషన్‌పై కాకుండా క్యారెక్టర్స్ మీద దృష్టి సారిస్తే, ఆమె ఇండస్ట్రీలో కొంతకాలం నిలబడే అవకాశం ఉంది.

పిల్ల నచ్చలేదని, నీ మొఖం చూస్తేనే తెలుస్తోంది. కాని... ఆ పిల్ల నాకు నచ్చింది. పెండ్లాడేది నేను. ఆ పిల్లతో కాపురం చేసేది నేను. పేరయ్యగారూ ఈ సంబంధం నాకు బాగా నచ్చింది. ఇంక పెళ్ళిచూపులు గట్రా అనవసరం. ఏకంగా ముహూర్తం పెట్టించెయ్యండి".

"శుభం... అలాగే చేద్దాం. మీరు ఎక్కడ పని చేస్తుందీ ఏ పని చేస్తుందీ ఆఫీసు వివరాలన్నీ నాకు రాసివ్వండి. మీ మంచి చెడ్డల గురించి వాళ్ళు ఎంక్వయిరీ చేసుకుంటామంటారు. అలాగే వాళ్ళ వివరాలు మీకు చెప్తాను..."

"పేరయ్యగారూ... నా గురించి ఎవరినయినా సరే అడిగి తెలుసుకోమనండి. నాలో ఏదన్నా లోపం వుంటే గదా... నా గురించెవరైనా చెడుగా చెప్పేందుకు? అలాగే, వాళ్ళ మంచి చెడ్డలు నాకనవసరం. కాని, వాళ్ళ ఆస్తి వివరాలు మాత్రం నాకు చెప్పండి. చాలు... ఇదిగో పేరయ్యగారూ, నేనిలా ఆస్తి వివరాలడిగానని వాళ్ళకు తెలీనివ్వకండి. అమ్మాయి ఫోటో చూసే ఇష్టపడ్డానని చెప్పండి. మీరు ఎలా చెబితేనేం? ఏం చెబితేనేం? అసలు ఈ సంబంధం నాకు కుదిరేలా... కాదు... కాదు ఈ అమ్మాయితో నాకు పెళ్ళి జరిగేలా చూసే బాధ్యత మీది. ఇంక మీ మామూలంటారా... మీ కెంత ముట్టజెప్తానో చూస్తూండండి. అంతేగాదు, ఆ మధ్య మీరు మా ఇంటికొచ్చినప్పుడు మీ అబ్బాయి డిగ్రీ చదివి పనీ పాటా లేకుండా ఆవారాగా ఊరిమీద పడి తిరుగుతున్నాడన్నారు. ఇంక మీ అబ్బాయి బాధ్యత నాదే ననుకోండి. అదేనండీ మీ వాడికి మా ఆఫీసులో ఏదో ఒక ఉద్యోగం ఇప్పించే పూచీ నాది. మా ఆఫీసరుకు నా మాటంటే ఎంతో గురి. ఆయనతో చెప్పి మీ వాణ్ణి ఏదో ఒక పోస్టులో వేయించేస్తానుగదా..."

పేరయ్య ఆనందంతో పుబ్బి తబ్బిబ్బైపోయాడు. చప్పున పైకి లేచి చంద్రం రెండు చేతులూ పట్టుకున్నాడు. "బాబ్బాబూ... నా కొడుక్కి పనిప్పించారా.. మీ మేలు ఈ జన్మకి మరువను. ఇంక మీ పెళ్ళి విషయమంటారా... లక్ష్మీదేవి మీ భార్య అయినట్టే లెక్కేసుకోండి. ఇక్కడ్నుండి సరాసరి వాళ్ళింటికెళ్ళి మీ గురించి వాళ్ళ మనసుకు హత్తుకునేలా చెప్పి వాళ్ళనొప్పించి ఇరవై రోజుల్లో భేషైన ముహూర్తం వుంది. ఆ ముహూర్తానికే మీ పెళ్ళి జరిపించే పూచీ నాది. అమ్మా పార్వతమ్మగారూ! మీరు, మీ అబ్బాయి చాలా అదృష్టవంతులమ్మా... ఈ సిటీలో నాలుగు మేడలు, పదెకరాల కొబ్బరితోట, పాతికెకరాల వరిపొలం, ఓ ధాన్యం మిల్లు... ఓహ్ వాళ్ళ వైభవం చెప్పనలవి కాదనుకోండి... తినబోతూ రుచి అడగడం దేనికి? మీరే చూస్తారుగా... రాయుడిగారికి అదేనమ్మా... మీ వియ్యంకులు గారికి నా మాట మీద మంచి గురి... వాళ్ళకు అన్నీ వివరించి ఒప్పించి ఈ వారంలోనే తాంబూలాలు మార్చుకుని వాళ్ళతో వియ్యమందేలా చెయ్యకపోతే... నా పేరు పేరయ్యే కాదు. ఇంక నేను వెళ్లొస్తాను బాబూ..." హడావుడిగా వెళ్ళిపోయాడు పేరయ్య.

చంద్రానికి గాల్లో తేలిపోతున్నట్టుగా వుంది. పార్వతమ్మకు అయోమయంగా... మనసంతా చేదు తిన్నట్టుగా ఉంది... "వీడు చూస్తే ఒడ్డూ పొడుగూ మంచి ఒంటి రంగుతో అందంగా ఉంటాడు. ఆ లక్ష్మీదేవి పిట్టలా వుండటమే గాక, నల్లని రంగు ఎత్తు పళ్ళు మొహంలో ఏ విధమైన కళాకాంతీ లేకుండా రంగు వెలిసిన దిష్టిబొమ్మలా వుంది. అలాంటి పిల్లను చంద్రం ఎలా ఇష్టపడుతున్నాడు. కేవలం డబ్బు కోసమేనా? వీడికి డబ్బు యావ ఉందని తెలుసుగానీ, మరీ ఇంత యావ వుందనుకోలేదతను. సరే... కందకు లేని దురద కత్తిపీటకెందుకుని... వీడన్నట్టు ఆ పిల్లను పెళ్ళాడేది, కాపురం చేసేది వాడు. ఏదో ఆ పిల్ల మనసు మంచిదయ్యి ఇద్దరూ అన్యోన్యంగా వుంటే తనకంతే చాలు. అందం కొరుక్కుతినం గదా! రాజమ్మ కోడలు బంగారపు బొమ్మలాగుంటుంది. కానీ ఏమిటి లాభం? ఆ పిల్ల మనస్తత్వమే మట్టిసుద్ద. పెళ్ళయి నెల తిరక్కుండానే అత్తమామల్ని ఇంట్లోంచి గెంటి పారేసింది. ఏదేమైనా తనకా ఒక్కగానొక్క బిడ్డ. వాడి జీవితం సుఖంగా సాగుతూ వాడి నీడన, తన తనువు తెల్లారితే అదే పది వేలు..." పార్వతమ్మ ఆలోచనలాపి లేచి లోనికెళ్ళింది.

చంద్రం ఆ రోజు సాయంత్రం ఇంటికొస్తూనే, చాలా హుషారుగా, సంతోషంగా కనిపించాడు. "అమ్మా... అమ్మా..." గట్టిగా అరిచాడు.

"మనిల్లేవన్నా రాజభవనమట్రా... ఓ పక్క పిలిస్తే మరో పక్కకి వినిపించకపోవడానికి? నేనిక్కడే గదా ఉన్నాను. ఎందుకంతగా, గొంతు

## ఆశావాది

అమృతా అరోరా సినిమాల్లోకి వచ్చిన కొత్తల్లో తానో గొప్ప నటినవుతానని కలలు కన్నది. అయితే, ఆమె ఆశించిన విధంగా జరగకపోవడంతో, సినిమాలు వరుసగా ఫ్లాప్ అవడంతో అమృతా ఆశలు అడుగంటి పోయాయి. అయినా సరే, తన టాలెంట్‌పై నమ్మకం ఉందని అమృతా అంటోంది. ఆత్మవిశ్వాసం ఉండటం మంచిదే కానీ, ఆమె ఒక విషయం మర్చిపోయింది. అదేమిటంటే, హీరోయిన్ల విషయంలో ఎవరికి వారిపై ఉండాల్సిన నమ్మకంతో పనిలేదని, నిర్మాత, దర్శకులకు నమ్మకం ఉంటే తప్ప ఆఫర్స్ రావని.



చింపుకుంటావు?" పార్వతమ్మ కొడుకుని మందలించింది.

"ఓ... నువ్విక్కడే కూచున్నావా? నే చూళ్ళేదమ్మా..." వచ్చి తల్లి పక్కనే సోఫాలో కూర్చున్నాడు చంద్రం. "అమ్మా... ఉదయం మనింటి దగ్గర్నుండి తిన్నగా రాయుడిగారింటికెళ్ళి మాట్లాడాడంట పేరయ్య... వాళ్ళు మన పట్ల సుముఖంగానే ఉన్నారట. నా గురించి, మన ఫ్యామిలీ గురించి ఎంక్వయిరీ చేసుకుని వాళ్ళకి మనం నచ్చితే నాలుగు రోజుల్లో నిశ్చితార్థానికి ఏర్పాటు చేసుకుందామన్నారట. ఈ లోపు పద్ధతిగా. ఆ అమ్మాయి అమ్మానాన్నాలిద్దరూ మనింటికొస్తార్ట..."

నివ్వెరబోయింది పార్వతమ్మ. "పేరయ్య ఘటికుడేనే... అప్పుడే ఎంత కథ నడిపించేశాడు? అతని కొడుక్కి ఉద్యోగం వేయిస్తానన్న మంత్రం ఒకటి వేశావాయె..." నవ్వుతూ అంది.

"అవునమ్మా! అందుకే యజమాని చేతిలో బిస్కత్తులు చూసిన కుక్కలా నా చుట్టూ తిరుగుతూనే ఉంటాడా పేరయ్య. అమ్మా నీ కొడుకంటే ఎవరనుకున్నావ్? ఎవర్తో ఎక్కడ, ఎలా పని జరిపించుకోవాలో వీడికే చాతనవునమ్మా... అమ్మా పేరయ్య చెప్పిన వాళ్ళ ఆస్తి వివరాలు, నిర్ధారణగా తెలుసుకోడానికి నేను మధ్యాహ్నం ఆఫీసుకు లీవ్ పెట్టుకుని వెళ్ళి ఎంక్వయిరీ చేసుకున్నాను. అన్నీ సెంట్ పర్సెంట్ కరెక్టే చెప్పాడు పేరయ్య. అమ్మా నాకిప్పుడు చాలా హేపీగా ఉంది."

కొడుకుని చూసి పార్వతమ్మ కూడా పొంగిపోయింది. "పోనీలే నాయనా... ఇంత కాలానికి నువ్వొక ఇంటివాడివవుతున్నావు. నాకంతే చాలు. వీళ్ళకీ ఒక్క బిడ్డ... నువ్వూ ఒక్కడివే నాకు. అందరం కలిసి ఒక్క కుటుంబంలా అరమరికలు లేకుండా వుంటే మంచిగా ఉంటుంది. వుండు నీకు టీ పట్టుకొస్తాను" అక్కడ్నుండి లేచి వెళ్ళింది పార్వతమ్మ.

* * *

ఆ రోజు చంద్రం స్నేహితుడు వస్తే... గదిలో కూర్చుని మాట్లాడుకుంటున్నారు. "ఒరే చంద్రం! లక్కంటే నీదేరా... తంతే బూర్లె గంపలో పడ్డట్టయింది నీ పని. లేటుగానైనా నువ్వు కోరుకున్నట్టు కోటీశ్వరుడి అల్లుడు కాబోతున్నావు. ఆశలు అందరికీ ఉంటాయిరా, కాని, అది నెరవేరేది మాత్రం ఎక్కడో నీ లాంటి వాడికొక్కడికే..."

"అవున్రా రాజా! మొదట్లో ఈ సంబంధం నాకు ఖాయమవుతుందో లేదోనని చాలా టెన్షన్ పడ్డాను. వాళ్ళొచ్చి నా గురించి మన ఆఫీసులోనూ, మా ఇంటి దగ్గరా ఎంక్వయిరీ చేసుకు వెళ్ళారు. మా ఫ్యామిలీ బేక్ గ్రౌండ్ వాళ్ళకు నచ్చడం... అదీకాక, పేరయ్య కూడా నా గురించి వాళ్ళకు ఎంతో మంచిగా చెప్పడం... వీటి వల్ల వాళ్ళెంతో సేటిస్‌ఫై అయ్యి ఎల్లుండి నిశ్చితార్థానికి ఏర్పాటు చేశారు. మొన్ననే మా అత్త మామలు మా ఇంటికొచ్చి వెళ్ళారు. ఏదో ఫార్మాలిటీగా... నేను అమ్మ వెళ్ళి అమ్మాయిని చూసొచ్చాం. ఈ నిశ్చితార్థం పెళ్ళంత ఘనంగా జరిపిస్తామన్నారు. మా చుట్టాలు, స్నేహితులందర్నీ పిల్చుకో మన్నారు. నేనే అలాంటి ఆడంబరాలొద్దని అడ్డు పడ్డాను. సింపుల్‌గా చెయ్యమన్నాను..."

"అదేంట్రా... ఎంగేజ్‌మెంట్ గ్రాండ్‌గా చేస్తామంటే నువ్వు సింపుల్‌గా, చెయ్యమని చెప్పడం ఏంట్రా? ఓహో... ఇక నుండీ ఆ ఆస్తంతటికీ హక్కుదారువి నువ్వే గదూ... ఇప్పటినుండీ ఆస్తిపాస్తులు తరక్కుండా జాగ్రత్త పడుతున్నావన్న మాట..." నవ్వుతూనే స్నేహితుడ్ని ఉడికించాడు రాజు.

"నిజం చెప్పావురా... ఎందుకలాంటి పనికిమాలిన ఖర్చులు? ఒక రూపాయి ఖర్చు పెడితే పది రూపాయలు మనకు లాభించేలా, ప్లానేసి మరీ ఖర్చు చెయ్యాలి. పెళ్ళికంటావా? ఎవ్వరూ ఉత్త చేతులతో రారు. అప్పుడు ఎందర్ని పిల్చినా లాభమే. అంతేగాక మా అత్త మామ ఎందరికో ఖర్చు పెట్టి వుంటారు. అవన్నీ రాబట్టుకోడానికిదే మార్గం. ఎంగేజ్‌మెంట్‌దే వుంది... అంతా వట్టి చేతుల్తో వచ్చి తిని వెళ్తారు గదా..."

"ఓర్నీ... నీది మాస్టర్ బ్రెయిన్ రా. పైసా పైసాకి భలే ముడిపెడతావ్. మరి పెళ్ళయిన వెంటనే ఆస్తి మొత్తం నీ చేతికప్పగించరు కదా! నీ అత్త మామల తదనంతరం అది నీకు దక్కుతుంది. అప్పటి దాకా గోతికాడ నక్కలాగా, నువ్వు పడిగాపులు కాయాల్సిందే..."

"అంటే... అంత దాకా ఆ ముసలాళ్ళని, కాకా పడుతూ నా పబ్బం గడుపుకోవాలంటావా? నెవ్వర్... అయినా ఆ ముసలాళ్ళు ఎంత కాలముంటార్రా? ఇద్దరూ రోగిష్టోళ్ళు..."


"అలా అనకురోరేయ్... ఇలాంటి రోగిష్టిపోళ్ళే ఈజీగా వందేళ్ళు బతికేస్తారు. ఈలోపు నువ్వు ముసలాడివైపోతావు..."


"నువ్వందీ నిజమేరోయ్...దానికీ ఓ మార్గం ఆలోచించి ఉంచాను. మన డాక్టరు ఫ్రెండున్నాడు కదా. వాడ్ని డబ్బుతో కొట్టి వాడ్నెలా వాడుకుంటానో నీకు ఇప్పుడు చెప్పను. చేసి చూపిస్తాను."

"హాల్‌లో పడుకున్న పార్వతమ్మ కళ్ళు మూసుకునున్నా నిద్ర పట్టకపోవడంతో ఆ మాటలన్నీ ఆమె చెవిని సోకుతూనే ఉన్నాయి.

* * *

ఆఫీసు వదలగానే నేరుగా బీచ్ దగ్గరకు వెళ్ళాడు చంద్రం. అప్పటికే అక్కడ లక్ష్మీదేవి ఇతని గురించి కాచుకునుంది. ఇద్దరూ జనసమ్మర్థం లేనిచోటు చూసుకుని





## ఆరోగ్య చిట్కాలు

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు పెద్దలు. ఆరోగ్యాన్ని కాపాడుకోవటం అనేది మన చేతుల్లో పని. అయితే దీనికి కొంత శ్రద్ధ తీసుకోవడం అవసరం. అవి ఏంటో తెలుసుకుందాం:

❀ కాయగూరలు విరివిగా తీసుకోవడం ఆరోగ్యంగా ఉండాలని కోరుకునేవారు ముఖ్యంగా చేయవలసిన పని. కాయగూరల్లో ఉండే వివిధ రాకాలైన విటమిన్లు మనకు టాబ్‌లెట్స్ నుంచి కూడా లభించవు. కొంత మంది మాకు ఆ కాయగూరలు నచ్చవు. ఇవి నచ్చవు అని స్టయిల్‌గా చెప్పుకుంటూ తిరుగుతుంటారు. ఇలాంటి వారు అలా చెప్పుకోవటం గొప్ప విషయంలా భావిస్తుంటారు. అయితే, వారు తమ అజ్ఞానానికి తరువాత చింతించవలసి వస్తుంది. మనకు లభించే ఆహారపదార్థాలన్నింటిలోనూ ఏదో ఒక రకమైన విటమిన్లు దాగి ఉంటాయి. ఆయా విటమిన్లు మన శరీరంలోకి చేరటం ద్వారా శక్తిని పొందగలుగుతాము.

❀ క్రమం తప్పకుండా వ్యాయామం చెయ్యడం చాలా మంచి ఆరోగ్య నియమం.

❀ నూనె, తీపి పదార్థాలను ఎక్కువగా తీసుకోకూడదు.

❀ డైటింగ్ పేరుతో అసలు ఆహారం తీసుకోవడం మానెయ్యకూడదు.

❀ శరీరానికి తగిన విశ్రాంతి అవసరం.

❀ అనారోగ్యం అనిపిస్తే వెంటనే వైద్యుని సంప్రదించడం మర్చిపోవద్దు.

❀ తెలిసీ తెలియకుండా సొంతంగా మందులను వాడకూడదు. డాక్టర్‌ను సంప్రదించి మాత్రమే మందులను వేసుకోవాలి. లేకపోతే వాటి వల్ల వచ్చే అనర్థాలకు బలి కావలసి వస్తుంది.

❀ మానసిక ధైర్యాన్ని కోల్పోకుండా సమస్యలను నుండి బయటపడే మార్గాన్ని ఎంచుకోవాలి. సమస్యలకు విపరీతంగా చలించే మనస్తత్వం అనారోగ్యానికి దారి తీస్తుంది.

❀ ఎల్లప్పుడూ నవ్వుతూ ఉండాలి. నవ్వు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది కండరాలకు మంచి వ్యాయామంగా పనిచేస్తుంది.

❀ అనవసర విషయాల్లో ఆసక్తి పనికిరాదు. దీని వల్ల మానసిక ఒత్తిడి పెరుగుతుంది.

❀ మిత ఆహారం తీసుకోవాలి. ఆహారం మితంగా తీసుకునేవారు ఆరోగ్యంగా ఉంటార నడంలో సందేహం లేదు.

❀ మంచి నీటిని వీలైనంత ఎక్కువగా తాగాలి.

❀ ఆయా కాలాల్లో లభించే పళ్ళు, పళ్ళ రసాలు ఎక్కువగా తాగాలి.

❀ కాఫీ, టీ, కూల్‌డ్రింక్స్ వల్ల ఆరోగ్యానికి ఎలాంటి మేలు జరగదు. కీడు మాత్రం తప్పక జరుగుతుంది. కాబట్టి వీటిని తీసుకోవడం సాధ్యమైనంతవరకూ తగ్గించాలి.

❀ టైమ్ ప్రకారం ఆహారాన్ని తీసుకోవాలి. సమయం సందర్భం లేకుండా భోజనం చెయ్యడం వల్ల ఆరోగ్యం పాడయ్యే ప్రమాదం ఉంది.

❀ పాలు ఆరోగ్యానికి మంచిది. పాలల్లో ఉండే కాల్షియం ఎముకలకు శక్తిని ఇచ్చి కీళ్ళనొప్పులు, మోకాళ్ళ నొప్పుల వంటివి దరి చేరకుండా ఉండేందుకు సహాయపడుతుంది.

❀ ఆకుకూరలను ఎక్కువ మోతాదులో తీసుకోవాలి.

❀ కొవ్వును పెంచే ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలి.

❀ ఉదయం సమయంలో అల్పాహారాన్ని తీసుకోవడం మర్చిపోవద్దు. అల్పాహారం ఆరోగ్యా నికి మంచిది.

పైన సూచించిన ఆరోగ్య నియమాలను పాటిస్తే అనారోగ్యం మీ దరి చేరదు. కాబట్టి ప్రయత్నించి చూడండి. ❀

కూర్చున్నారు.

"ఏంటీ... నన్నిక్కడికి రమ్మని ఫోన్ చేశారు? ఏదన్నా మాట్లాడాలా?" అడిగాడు చంద్రం.

"అవును..." అనే అర్థం వచ్చేలా తలూపి, మొహమాటంగా నేలచూపులు చూస్తూ కూర్చుంది లక్ష్మి.

"లక్ష్మీ! నా దగ్గరెందుకు మీకు సందేహం? ఏం మాట్లాడాలనుకున్నా నిర్భయంగా చెప్పండి" చొరవగా ఆమె చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు చంద్రం.

తన చేతిని సున్నితంగా విడిపించుకుంది ఆమె. "మా అమ్మ గురించి మాట్లాడ్డానికే మిమ్మల్నిక్కడికి రమ్మన్నాను..."

"ఎవరు? అత్తమ్మగారి గురించా? ఏంటి ప్రోబ్లం? ఆవిడ హెల్త్ బాగానే ఉంది గదా!" ఆదుర్దాగా అడిగాడు చంద్రం.

"హెల్త్ బాగానే ఉంది. కాని..." నసిగింది లక్ష్మి.

"అబ్బా... ఏంటి లక్ష్మీ.. మీరు మరీనూ. ఓ పక్క నేను అత్తమ్మగారికేమైందోనని టెన్షన్ పడుతుంటే... నన్ను సస్పెన్సులో పడేసి చంపుతారేంటి? ప్లీజ్ విషయం నాన్చక త్వరగా చెప్పరూ....!"

"అమ్మ... అమ్మ... నీళ్ళోసుకుంది." మాటలు కూడదీసుకుంటూ చెప్పింది.

అర్థం కానట్టు చూశాడు చంద్రం. "ఈ విషయం చెప్పడానికా నన్నిక్కడికి రమ్మంది? అమ్మ నీళ్ళోసుకుంది అంటున్నావ్... ఇదో పెద్ద వార్తనా?"

నమ్మశక్యంగానట్టు అతనివైపు చూసింది లక్ష్మి.

"అంటే... అత్తమ్మ జీవితంలో ఇంతవరకూ, నీళ్ళోసుకోలేదా? ఐ మీన్... స్నానం చెయ్యలేదా? అది నన్ను నమ్మమంటారా? అమ్మ దొంగా నాతో మాట్లాడాలనే సాకుతో నన్నిక్కడికి రప్పించి ఏం మాట్లాడాలో అర్థం కాక ఇలా ఏదో ఒకటి మాట్లాడేస్తున్నారు... అంతేనా?"

నవ్వింది లక్ష్మి. "నీళ్ళోసుకుంది అంటే స్నానం చెయ్యడం కాదండీ... నన్ను అక్కను, మిమ్మల్ని బావను చేస్తుంది అమ్మ. ఇంకా అర్థం కాలేదా మీకు? అమ్మ నెల తప్పింది..." అంతే... చంద్రం నెత్తిన పిడుగు పడ్డట్టయింది.

"ఇంత దాకా మామూలు నీరసమే అనుకున్నాం... వాంతులైతే అజీర్తి వల్ల అనుకున్నాం. కానీ ఈ రోజు డాక్టర్‌కి చూపిస్తే... గర్భిణీ అని నిర్ధారణ చేశారు.

ఏవండీ ఇప్పుడు మా అమ్మా, నాన్న ఎంత

సంతోషంగా ఉన్నారో తెలుసా? అంతా మీరు మా ఇంటల్లుడిగా కాలు పెట్టబోయే వేళా విశేషం అంటున్నారు. మీ పాదం ఎంతో మంచిదట. ఇక నుండీ వీళ్ళకన్నీ శుభాలే జరుగుతాయట. అమ్మా నాన్నా తెగ సంబరపడిపోతున్నారనుకోండి. నాకూ, చెప్పలేనంత ఆనందంగా వుందండీ. ఈ సంతోషాన్ని మీతో పంచుకోవాలనే మిమ్మల్నిక్కడికి రమ్మన్నాను''.

పెద్ద గుండ్రాయితో మాడు పగలగొట్టినట్లు కళ్ళు బైర్లు కమ్ముకుపోయాయి చంద్రానికి. తేరుకున్న వెంటనే "నాన్సెన్స్..." అంటూ అరిచాడు.

అదిరిపడింది లక్ష్మి. "ఛీ... ఛీ... ఎంత సిగ్గుచేటు? ఈ వయస్సులో మీ అమ్మ ఇలాంటి పనికి... నలుగురిలోనూ ఎంత తలవంపు?'' చిందులేశాడు చంద్రం.

"అచ్చం మీరన్న మాటలే మా అమ్మా అంది. కాని, నేను మా నాన్న అమ్మకు నచ్చచెప్పాం...'' మెల్లగా అంది లక్ష్మి.

అగ్నిహోత్రుడిలా భగ్గుమన్నాడు చంద్రం. "నువ్వు మీ నాన్న నచ్చచెప్పారా? ఏమని? కాటిక్కాళ్ళు చాచుకున్న ఈ వయసులో ఓ బిడ్డకు తల్లివయ్యి ఆ అచ్చట్లు ముచ్చట్లు తీర్చుకోమ్మా అని చెప్పారా? సిగ్గు లేకపోతే సరి. ఇదిగో లక్ష్మీ నేను చెప్పేది జాగ్రత్తగా విను... తక్షణం మీ అమ్మను ఆసుపత్రికి తీసుకెళ్ళి అబార్షన్ చేయించు...''

"ఊఁ... ఆ తర్వాత... ఆ తర్వాతేం చేయాలో చెప్పండీ మిస్టర్ చంద్రం... మా అమ్మేదో కాని పని చేసినట్టు మాట్లాడుతున్నారే? అయినా మధ్యన మీకేంటి అభ్యంతరం?''

"అవును... అభ్యంతరమే... అభ్యంతరం నాకు కాక మరెవరికుంటుంది? రంభల్లాంటి పెళ్ళి కూతుళ్ళొచ్చినా నాకు ఏ విధంగా సరిజోడిగాని నిన్ను ఎంచుకుంది ఎందుకనుకున్నావ్?'' ఆవేశంలో తనని తాను మర్చి మాట్లాడేస్తున్నాడు చంద్రం.

"ఊఁ... ఎందుకు? నా వెనక నున్న ఆస్తికి ఆశపడి నన్ను ఎంచుకున్నారు. అవును మీరన్నట్టు మీకు ఏ విధంగానూ నేను సరిజోడిని కాను. అందంలో, ఆకారంలో మీరు నాకంటే బాగుండొచ్చు. కాని, బుద్ధిలో మాత్రం అధః పాతాళంలో ఉన్నారు. అందుకే, ఇంత అధమంగా ఆలోచిస్తున్నారు. మిస్టర్ చంద్రం! మొదట మీ బుద్ధి ఇలాంటిదని, మేం తెలుసుకోలేకపోయాం. తర్వాత తెల్సింది మీ గురించి. థ్యాంక్ గాడ్! నా మెడలో మూడు ముళ్ళు వెయ్యకముందే మీ

## పట్టుచీరలను జాగ్రత్తపర్చడం ఎలా?



పెళ్ళిళ్ళు, పండుగలు, శుభకార్యాలలో పట్టుచీరలు రెపరెపలాడుతూ మహిళలు ఇతరుల మనస్సుల్ని దోచుకుంటుండడం సహజంగా జరుగుతుంటుంది. అయితే ఇంత ఖరీదైన పట్టు చీరలను ఎలా జాగ్రత్తగా కాపాడుకోవాలో చూద్దాం.

- పట్టుచీర కొనేటప్పుడు చేతిలో నొక్కితే దళసరిగా వుండి, ముడతలు పడకుండా సాఫీగా ఉండాలి. నలిపినా ఏ మాత్రం నలగకూడదు. ఇలా వుంటే అది మంచిదని అర్థం చేసుకోండి.
- పట్టుచీరలు సబ్బుతో ఉతికితే మెరుపు తగ్గిపోతాయి. మెత్తని శెనగపిండిని నీటిలో బాగా నానబెట్టి అందులో చీరను ఉతకాలి. నూనె మరకలుంటే పెట్రోలును మరకల మీద రాయండి.
- జరీ అంచులు లోపలకు వుండేటట్లుగా బట్టలను మడతలు పెట్టాలి. అంచులు ముడత పడకుండా వుంటాయి. బయటికి వెళ్ళి వచ్చిన వెంటనే పట్టు బట్టలను ముడతలు పెట్టరాదు. కనీసం మూడు గంటలైనా నీడలో ఆరబెట్టాలి.
- పట్టు చీరలకు కుట్టు వేసుకుంటే దారాలు ఊడిపోవు.
- పట్టు చీరలను బీరువాలో పెట్టేటప్పుడు కాగితంలో చుట్టి పెట్టండి.
- పట్టు చీరలకు బోర్డర్ వున్న చోట స్టిఫ్‌గా ఉండే ప్రదేశంలో తడిపే ముందు ఆ బోర్డర్‌ను తాడుతో నీళ్లలో తడపాలి. ఇలా కనుక చేస్తే బోర్డర్‌కున్న కలర్ చీరకు అంటదు.
- పట్టు చీరలకు మడతలు మార్చుతూ వుండాలి. లేదంటే మడతలో నలిగి చిరగవచ్చు.
- పట్టు చీర మంచి వాసన రావాలంటే మడతల్లో మొగలి రేకులు వుంచండి. పురుగు లాంటివి చేరకుండా మడతల్లో కలరా ఉండలు ఉంచండి.
- ఇక ఈ చీరలను పాలిష్ చేయకూడదు. పాలిష్ చేయడం వల్ల గోల్డ్ కోటింగ్ పోయి, సిల్వర్ కోటింగ్ బయట పడుతుంది. దీంతో చీరలో వున్న నాజూకుతనం పోతుంది. వీటిని ఎప్పటికప్పుడు పాత చీరల్లో గానీ, లేదా పేపర్‌లో ప్యాక్ చేసి వుంచాలి. పాలిథీన్ కవర్లలో పెట్టడం వల్ల చెడిపోతాయి.
- తరచుగా డ్రై క్లీనింగ్ చేయడం వల్ల కూడా రంగులు వెలిసిపోయే ప్రమాదముంది.

**- డి. చందువంశీ**

అసలు రంగు బైట పడింది. ఇంక మీకు, మాకు ఎలాంటి సంబంధం లేదు. వెళ్ళే ముందు మీకో షాకింగ్ న్యూస్ చెప్పనా? మరేంలేదు... మా అమ్మ తల్లి కాబోవడం లేదు. నేను చెప్పిందంతా అబద్ధం. నేనే మీ బుద్ధి తెలుసుకోవాలని గురివింద గింజ లాంటి మీ నైజాన్ని బైట పెట్టాలని ఇలా నాటకమాడాను. దట్సాల్. చాలా సునాయాసంగా నేను పన్నిన ఉచ్చులో ఇట్టే చిక్కుకున్నారు. మీ సహజమైన బుద్ధి బైట పడింది. ఇంక మీకు, మాకు రాం... రాం... ఈ జన్మలో మాకు మీ ముఖం చూపించకండి...'' అక్కడ్నుండి లేచి విసవిసా నడుచుకుంటూ వెళ్ళిపోయింది లక్ష్మీదేవి.

కారులో కూర్చున్న ఆమెకు, మనసు స్థిమితపడ్డట్టయింది. హేండ్ బ్యాగ్‌లోంచి ఓ కవరు తెరిచింది. దానిలో వున్న పేపరు తీసింది. ఆ పేపరుమీదున్న అక్షరాల వెంట ఆమె కళ్ళు పరుగులు తీశాయి.

"చిరంజీవి లక్ష్మీదేవిని పార్వతమ్మ దీవించి రాయునది... అమ్మా! నేనిలాంటి ఉత్తరం రాయాల్సొస్తుందని కలలో కూడా ఊహించలేదు. అందులోనూ కాబోయే కోడలికి తప్పని పరిస్థితుల్లో రాస్తున్నాను. నా కొడుకు చంద్రం గురించి ఓ తల్లిగా నేను ఇలా రాయాల్సి రావడం నా దురదృష్టం. కాని ఆడజన్మ ఎత్తిన నేను, మరో ఆడకూతురు బతుకు బండలు కాకూడదనే ఉద్దేశంతో కన్న మమకారాన్ని ఓ పక్కకు నెట్టి ఉన్న నిజాన్ని రాస్తున్నాను. నా కొడుకు చిన్నప్పటి నుండీ స్వార్థపరుడే. తల్లిదండ్రుల బుద్ధులే పిల్లలకు సంక్రమిస్తాయంటారు. కాని, నా

# ఆడాళ్లూ మీకు జోహార్లు

కాకాని కమల

## ఇంకా ఎన్నాళ్ళు?

సుమలత వయస్సు 26 సంవత్సరాలు. తండ్రి లేడు. స్థిరాస్తులున్న మధ్యతరగతి కుటుంబం. సుమలతకి ఇద్దరు అక్కలు. పెళ్ళిళ్ళయ్యాయి. ఒక తమ్ముడు. ఇంటర్. సుమలతకి తల్లి రాజమ్మ సంబంధాలు చూడటం మొదలెట్టింది. రాజమ్మకి మగదిక్కు లేదని, అంతా ఆడాళ్ళేనని, కనిపెట్టిన పెళ్ళిళ్ళ పేరయ్య మంచి సంబంధం అని చెప్పి శివకృష్ణ అనే పెళ్ళి కొడుకుని తెచ్చాడు. అతడికి మంచి ఉద్యోగం లేదు. పని వెతుక్కుంటున్నాడు. కాని డిగ్రీ సర్టిఫికేటు, బ్యాంకులో రూ. 70 వేల డబ్బు వుందని పత్రాలు చూపించాడు. సరే అని రాజమ్మ సుమలతనిచ్చి పెళ్ళి చేసింది. కాని పెళ్ళి అయిన మర్నాటి నుంచి భర్త ప్రవర్తన సుమలతలో ఎన్నెన్నో అనుమానాల్ని కలిగించింది. భర్త మాట్లాడే మాటలు అతుకుల బొంతలు. తండ్రి భోపాల్‌లో మిలిటరీలో పనిచేస్తాడని ఒకసారి, తను యూనివర్శిటీలో ఎమ్మెస్సీ చదువుతున్నానని అన్నాడు. చివరికి సుమలత ఈ విషయాలన్నీ తల్లికి చెప్పింది. పెళ్ళిళ్ళ పేరయ్యని పట్టుకుని రాజమ్మ తన్నినంత పని చేసింది. అప్పుడు అసలు నిజం బయటపెట్టాడు ఆ దిక్కుమాలిన పేరయ్య. వెయ్యి అబద్ధాలు ఆడి అయినా ఒక పెళ్ళి చెయ్యమన్నారు కదా అని వంద అబద్ధాలు ఆడానని లెంపలేసుకుని అసలు విషయం బయటపెట్టాడు. శివకృష్ణకి 70 వేలు కాదు కదా చిల్లిగవ్వ కూడా లేదు. అసలు బ్యాంకు అక్కౌంటు లేదు. చదివింది 7వ తరగతి. ఆ సర్టిఫికేట్లు అన్నీ దొంగపత్రాలు అని ఒప్పుకున్నారట శివకృష్ణతో సహా అంతా. దాంతో దిగ్భ్రాంతి చెందిన సుమలత ఆమె తల్లి దిక్కుతోచక మహిళా ఐక్య వేదికని ఆశ్రయించారట. ఐక్య వేదిక సభ్యులు విచారించి ఆ మోసగాడి మీద ఛీటింగ్ కేసు పెట్టించారు. పోలీసులు శివకృష్ణను అరెస్టు చేశారు. తను మోసం చేసి పెళ్ళి చేసుకున్నా సుమలతని కష్టపడి పోషిస్తానని శివకృష్ణ తెలిపాడు. కాని సుమలత అసహ్యంతో అతని ముఖం చూడడానికి కూడా



ఇష్టపడక పెళ్ళయిన ఏడో రోజే విడాకుల కోసం కోర్టుకు వెళ్ళింది. సో... కాలం మారింది. తాళి కట్టినవాడు ఎలాంటి వాడైనా పడివుండే రోజులు పోయాయి. ఆడాళ్ళు కదా అనుకుంటే చెమ్కి తినాల్సి వస్తుంది. అందుకని మగాళ్ళూ జాగ్రత్త....!

**('చేయూత' మహిళా ఐక్యవేదిక, అనంతపురం దృష్టికి వచ్చిన కేసు ఇది)**

కొడుక్కి మా రూపురేఖలు వచ్చాయి తప్ప తల్లిదండ్రుల గుణగణాలు రాలేదు. చిన్నతనాన్న వాడి స్నేహితులెవరైనా ఇంటికొస్తే వాళ్ళకు వీడితో సమంగా ఏదన్నా ఇస్తే తనకి తప్ప వాళ్ళకేమీ ఇవ్వొద్దని పేచీ పెట్టేవాడు. ఏదో... చిన్నతనమని అప్పట్లో సరిపెట్టుకున్నాం.

స్కూల్‌లో చదివేటప్పుడు వీడికి మించి ఎవరైనా ఎక్కువ మార్కులు తెచ్చుకుంటే కుళ్ళిపోయేవాడు. బాగా చదివి వచ్చే పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకుందువులే అని ఎంత ఓదార్చినా వినేవాడు కాడు. అదంతా చదువుమీద వాడికున్న శ్రద్ధ, ఆసక్తి అని మురిసిపోయేవాళ్ళం. చదువులో అలాంటి పోటీ మనస్తత్వం వుంటే ఎంతో పైకొస్తాడని వాళ్ళ నాన్నగారంటుంటే ఎంతో పొంగిపోయేదాన్ని. తనకి పోటీగా నిలిచి బాగా చదివే వాళ్ళ పుస్తకాలు చించి, వాళ్ళు రాసుకున్న నోట్సులు పారేసి వాళ్ళ పెన్నులు, పెన్సిళ్ళు విరిచేసి వాళ్ళని నానా ఇబ్బందులకు గురిచేసే వాడు. ఎంత దండించినా, శరీరం తనది కాదన్నట్టు దెబ్బలకప్పగించి ఊరుకునే వాడు తప్ప తను చేసే పని మానేవాడు కాదు. స్వార్థమనే విషపు మొక్క వాడిలో వేళ్ళూని వాడితో పాటు పెరిగి మహావృక్షమైపోయిందని ఇప్పుడే తెలుసుకోగలిగాను.

అమ్మా లక్ష్మీ! ఎదుటివారి సంపదకాశించే నీచమైన తత్వం వాడిది. నిన్ను పెళ్ళాడ్డానికి ఇష్టపడితే ఏదో మీ ఆస్తి చూసి కక్కుర్తి పడ్డాడనుకున్నానుగానీ, నీ తల్లిదండ్రుల తదనంతరం వీడి చేతికి చిక్కబోయే ఆస్తి కొరకు ఆగకుండా, ఏకంగా వాళ్ళిద్దరినీ ఏదో విధంగా అడ్డు తొలగించుకునే క్రూరత్వం నా కొడుకులో దాగుందని, నేను గ్రహించుకోలేదు. ఈ రోజు వాడి గదిలో వాడి స్నేహితుడితో మాట్లాడుతుంటే నేను నిద్రపోతున్నట్టు నటిస్తూనే అంతా విన్నాను. మనిషి రక్తం రుచి మరిగిన పులి శాకాహారిగా మారడం ఎంత హాస్యాస్పదమో మా వాడిలో మార్పును ఆశించడం అసంభవం. వాడు నీ తల్లిదండ్రులతో సరిపెట్టడు. నిన్ను కూడా అడ్డు తొలగించుకోవాలని చూస్తాడు. అందుకేనమ్మా నీకీ ఉత్తరం రాస్తున్నాను నాకు ఆడబిడ్డ లేకపోయినా ఏ ఆడపిల్ల అయినా పది కాలాల పాటు సుఖంగా బతకాలని కోరుకుంటాను. అమ్మా నేనీ ఉత్తరం రాసినట్టు వాడికి తెలీనీయొద్దు. ఎందుకంటే నా కొడుకు ఎలాంటి వాడైనా వాడేనమ్మా నన్ను కడతేర్చేది. నా నోటి దగ్గర కూడు, పడగొట్టకు తల్లీ... నువ్వు పది కాలాల పాటు చల్లగా ఉండాలని కోరుకుంటున్నాను...

ఇట్లు, పార్వతమ్మ.

ఉత్తరాన్ని మడిచి, బ్యాగ్‌లో పెట్టుకుంది లక్ష్మీదేవి. ఆవిడ మాటలు నిర్ధారణ చేసుకోడానికి, చంద్రం బుద్ధి తెలుసుకోడానికి అప్పటికప్పుడు ఆ అమ్మాయి మనసులోనే ఓ ఆలోచన రూపుదిద్దుకోగా చంద్రాన్ని కలుసుకుని అలా నాటకమాడి, అతనిలో అంతర్లీనంగా ఉన్న అతని అసలు స్వభావాన్ని తెలుసుకోగలిగింది.

"కడుపున పుట్టిన బిడ్డ కోసం, వాళ్ళ భవిష్యత్తు బావుండాలని తల్లి ఎలాంటి పని చెయ్యడానికైనా సిద్ధపడుతుందని, ఎంతో స్వార్థంగా ఆలోచిస్తుందని, తను ఎన్నో సినిమాల్లో చూసింది. పుస్తకాల్లో చదివింది. కాని, పార్వతమ్మ లాంటి మహాతల్లి గురించి తనెక్కడా వినలేదు. చూడలేదు. అలాంటి మహనీయురాలికి కోడలిగా వెళ్ళే భాగ్యం కోల్పోయినా తన బతుకు అగాధంలో చిక్కుకోకుండా కాపాడినందుకు మనసులోనే చేతులెత్తి పార్వతమ్మకు నమస్కరించుకుంది లక్ష్మీదేవి.